

# అతనూ-వాళ్ళిద్దరూ

ప్రతాప రవిశంకర్ & వడలి రాధాకృష్ణ

**గది తాళం తీస్తున్నప్పుడు గోకులరావుతో చెప్పింది ఇంటామె ఇంట్లోకి పది నిముషాల క్రితం ఆ అమ్మాయి వచ్చి వెళ్ళిందని. తలుపులు తెరిచి స్విచ్ నొక్కాడతను. ట్యూబ్ లైటు వెలిగింది.**

**కుర్చీలో కూర్చున్నాడు గోకులరావు.**

ఆ అమ్మాయి వస్తుందని తెలుసు. క్రితం రోజు సాయంత్రం తన గది నుంచి తిరిగి వెళుతున్నప్పుడే చెప్పింది మర్నాడు మళ్ళీ దాదాపుగా అదే టైముకు కలుస్తానని. కానీ అనుకోకుండా ఆఫీసులో కొంచెం ఆలస్యమయ్యింది.

ఇంతకీ ఆ అమ్మాయి మళ్ళీ వస్తుందా?

అతనిలా ఆలోచిస్తున్నప్పుడు ఇంటామె గదిలోకి తొంగిచూసి "ఆ అమ్మాయి ఎవరో ఫ్రెండు ఇంటికి వెళుతున్నానని చెప్పింది. ఇంకో అరగంటలో వస్తానని చెప్పమన్నది" అని చెప్పి వెళ్ళింది.

ఇంటామెకు ఏడాది క్రితం భర్త పోయాడు. ఆమెకు పిల్లల్లేరు. ఒంటరిగానే ఉంటోంది. నాలుగు నెల్లక్రితం ఓ ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగం చేసే గోకులరావు బదిలీ మీద ఆ వూరు వచ్చినప్పుడు తన ఇంట్లో ఒక గదిని అతనికి అద్దెకు ఇవ్వటానికి ఆమె సులభంగానే అంగీకరించింది. అందుకు కారణం అతను ఓ రచయిత కావటమే.

రచయితలంటే ఆమెకు ఓ విధమైన

అభిమానం, గౌరవం వున్నాయి. బతికున్నప్పుడు ఆమె భర్త కూడా అప్పుడప్పుడూ కథలు రాస్తూ వుండేవాడు.

గోకులరావు ఆ అమ్మాయి అంటే కస్తూరి గురించి ఆలోచిస్తున్నప్పుడు ఇంటామె మళ్ళీ వచ్చింది. ఈసారి ఆమె చేతిలో ఓ గులాబీ రంగు కవరు వున్నది.

ఆమె దాన్ని అతనికిచ్చి "మరచిపోయాను. మధ్యాహ్నం పోస్టులో వచ్చింది" అన్నది.

అతను దాన్ని తెరిచి అందులో నుంచి ఓ టైపు చేసిన కాయితాన్ని బయటకు తీశాడు.

"ఏమిటీ మళ్ళీ ఏదైనా కథ పడుతున్నదా?" అన్నదామె ఆసక్తిగా.

"అవును. ఇంకో రెండు వారాల్లో వస్తుందని" అన్నాడు.

అప్పుడామె అన్నది –

"ఆయన వుంటే బావుండేది. ఎంతో సంతోషించేవారు. ఆయనకు రచయితలంటే ఇష్టం. అప్పుడప్పుడూ వేరే వూరు వెళ్ళి కలుస్తూ వుండేవారు. ఆయన దురదృష్టం. ఆయన పోయే వరకూ ఈ వూళ్ళో ఆయన తప్ప ఇంకో రచయిత లేదు"

ఇలా అని వెళ్ళిపోయింది.

అప్పుడనుకున్నాడు గోకులరావు త్వరలో ఆమె గురించి ఒక కథ రాయాలని.

కస్తూరి గురించి ఎక్కువ ఆలోచించకుండానే ఆ అమ్మాయి లోపలకు వచ్చి "నా గురించే ఎదురు చూస్తున్నారనుకుంటాను" అన్నది నవ్వుతూ.

ఎదురుగా వున్న కుర్చీ చూపుతూ "అవును. ఆఫీసులో అనుకోకుండా ఆలస్యమైంది.. సారీ" అన్నాడు గోకులరావు నొచ్చుకుంటున్నట్టు.

"సారీ ఎందుకులెండి నేనేమీ అనుకోలేదు" అన్నది కుర్చీలో సర్దుకుని కూర్చుని.

కస్తూరి చేతిలో కాయితాలున్నాయి. అవి క్రితం రోజు రాత్రి ఆ అమ్మాయి రాసిన కథ తాలూకు కాయితాలు అయి వుంటాయని అనుకున్నాడు.

"రాత్రి కథ రాశారనుకుంటాను" అన్నాడు గోకులరావు.

"అవునండీ రాశాను. ఇవే ఆ కాయితాలు"

అలా అన్నది గానీ వాటిని అతనికి ఇచ్చే ప్రయత్నం చెయ్యలేదు.

"ఇలా ఇవ్వండి"

"ఇవ్వాలనే వచ్చాను. కానీ నాకు భయంగా వుంది"

"ఎందుకు?"

"మీరు నవ్వుతారేమోనని"

ఈసారి గోకులరావుకు నిజంగానే నవ్వు వచ్చింది. నవ్వాడు కూడా.. నవ్వి "ఇలా అనుకుంటే మీరు గొప్ప రచయిత్రి కాలేరు. మొదట్లో ఎవరైనా గొప్పగా రాయలేరు. ఒకప్పుడు నేనూ అంతే. నవ్వను లెండి హామీ ఇస్తున్నాను" అన్నాడు.

కస్తూరి అతనికి కాయితాలు ఇస్తూ "నాదో రిక్వెస్టు" అన్నది.

"ఏమిటి?" అన్నాడతను.

"నేను మీ అభిమానిని. మీ శిష్యు



**చేజారిన 'మీరా'!**

'మీరా' చిత్రంలో టైటిల్ రోల్ పోషించడానికి రాణీముఖర్జీకి వచ్చిన అవకాశం చేజారిపోయినట్లే! అయితే అందులో ఓ సన్నివేశంలో నగ్నంగా నటించాలని దర్శకుడు చెప్పడంతో రాణీయే కాదనుకుందని వాదించేవారూ ఉన్నారు. ఇంకో కారణమేంటయ్యా అంటే ఆ చిత్రానికి ఇస్తామన్న రెమ్యూనరేషన్ కూడా చాలా తక్కువట! దాంతో రాణీయే కాదందని ఆమె స్నేహితులు చెబుతున్నారు. అయితే చారిత్రక సినిమా చేజారిపోవడంతో రాణీ బాధపడిపోతోందన్నది మాత్రం వాస్తవం!

రాలిని కూడా. మీరు నా కథల గురువు. దయచేసి నన్ను పేరుతో పిలవండి చాలు. అండీ అనో! మీరు అనో! అంటే బాధ పడతాను"

"ఇంతే కదా!" అన్నాడతను కాయితాల మడత విప్పుతూ –

"ప్లీజ్ నా ఎదురుగా చదవకండి. నేను వెళ్ళాక రాత్రికి చదవండి. రేపు సాయంత్రం మళ్ళీ వస్తాను. అప్పుడు చెబుదురుగాని నా కథ గురించి" అన్నది.

తల వూపాడతను.

ఆమె నవ్వి. "ముందుగానే థాంక్స్ చెబుతున్నాను. నేను కథలు రాయాలనుకుంటున్నానని చెబితే ఒకరిద్దరు నవ్వారు. ఆ ప్రయత్నం విరమించుకున్నాను. కానీ మీ గురించి తెలిసిన తర్వాత నాలో ఆశ మళ్ళీ చిగురించింది. నేను రాసిన కథలు కూడా పత్రికల్లో ప్రచురించబడాలి. ఇదీ నా ఆశయం" అన్నది.

"ఆ బాధ్యత నాకు వొదిలిపెట్టు కస్తూరీ" అన్నాడతను.

థాంక్స్ చెప్పి మళ్ళీ కలుస్తానని వెళ్ళిపోయింది కస్తూరి.

ఆ అమ్మాయి అటు వెళ్లగానే కథ చదవటం మొదలుపెట్టాడు గోకులరావు. ముందుగా కస్తూరి దస్తూరి అతన్ని బాగా ఆకర్షించింది.

పది నిముషాల్లో కథను చదవటం ముగించాడు.

కథ అంతగా బాగా లేదనుకున్నాడు. తీసుకున్న ఇతివృత్తం బావుండ్లేదు. కానీ కథనం బాగుంది. మరీ కొత్త రచయిత్రి రాసినట్టుగా లేదు. కొంచెం అనుభవం వున్నదానిలా రాసింది. చిన్నచిన్న లోపాలను సవరించుకోగలిగితే త్వరలోనే కస్తూరి కథ ఏ పత్రికలో అయినా ప్రచురించబడుతుంది. నిజానికి ఇందులో అంతగా తను కష్టపడాల్సింది కూడా ఏమీ లేదు. కొన్ని మెలుకువలను చెప్పగలితే చాలు.

అప్పటికప్పుడే తను ఇవ్వదల్చుకున్న సూచనలను కథ వెనుకవైపు రాశాడతను.

ఇంకో అరగంటకు అతను గదికి తాళం

## సంక్రాంతి శోభ...!!



పూర్వోదయ శుభవేళ పౌష్యలక్ష్మి....
అన్నదాతల హృదయాలను
రంజింపజేయగా...!
ధాన్యరాశులు ముంగిట శోభించగా..
పాడిపంటలను మనకు ప్రసాదించె...!!
ఈ మకర సంక్రమణ శుభ
సమయాన...
తెలుగు వెలుగుల సంక్రాంతి
తరలిరాగ..!
పంట పొలాల పసిడి కాంతుల
నడుమ..
పచ్చని తోరణాలతో పలికె స్వాగతం..!!
ఢమరుకంతో బుడబుక్కల వాని
దీవెనలు
గంగిరెద్దుల వింత విన్యాసాల
హొయలు..!
ముద్దుగుమ్మల బొమ్మల కొలువుల
సోయగాలు..
మగువలు ముచ్చటగా తీర్చిదిద్దె
రంగవల్లులు..!!
చిన్నారుల చిరునవ్వుల భోగిపళ్ళ
సంబరాలు
పల్లెపడుచుల పండుగ
గీతాలాపనలు..!
కోడి పందాల జోరులో పురజనుల
కేరింతలు..
గ్రామీణుల ఆత్మీయతకు అవి
ప్రతిరూపాలు..!!
కళావేదికలపై కమనీయ
కవితాగానాలు
ఆలయ అర్చకుల ఆధ్యాత్మిక
ప్రవచనాలు..!
వేద పండితుల పండుగ
శుభాశీర్వచనాలు
మన సంస్కృతీ సంప్రదాయాలకు
శుభసంకేతాలు..!!
ఆంధ్రులందరికి నేడిది పెద్ద పండుగ..
ఈ నవ్య సంక్రాంతి మదిలో శోభిల్లె
నిండుగ..!!

*- తంగెళ్ల పాండురంగశర్మ*

పెట్టి భోజనం చెయ్యటానికి హోటలుకు బయ ల్దేరాడు. రోడ్డు మీద నడుస్తున్నప్పుడు అతనికి కళ్ళ ముందు నవ్వుతున్న కస్తూరి మొహం కనపడింది.

మూడు రోజుల క్రితం సాయంత్రం వేళ కస్తూరి అతని గదిలోకి వచ్చింది. ఆ అమ్మాయి కూడా అదే ప్రాంతంలో వుంటోందిట. పోస్టుమేన్ ద్వారా గోకులరావు అనే ప్రసిద్ధ రచయిత ఆ గదిలో వుంటున్నట్టు తెలిసిందని చెప్పింది. అతను తన అభిమాన రచయిత అనీ, అతను రాసిన ఎన్నో కథలూ, నవల్లూ చదివానని కూడా చెప్పింది. చివరగా తనూ కథలు రాయాలనుకుంటున్నాననీ, అందుకు అతను సహాయపడాలనీ అన్నది. అంగీకరిం చాడు గోకులరావు.

అతను ఇంకో అరగంటకు తిరిగి వచ్చి గది తాళం తీస్తున్నప్పుడు అడిగింది ఇంటామె "ఇంతకీ ఆ అమ్మాయి కథలు రాయటానికి పనికొస్తుందా?" అని.

గోకులరావు నవ్వి "పనికొస్తుంది" అని చెప్పి గదిలోకి వెళ్ళాడు.

ఆ రాత్రి పడుకున్నప్పుడు అతని కళ్ళ ముందు పదేపదే నవ్వుతున్న కస్తూరి కన పడింది. మనిషే కాదు, కస్తూరి నవ్వు కూడా అందమైనదే అనుకున్నాడు నిద్రలోకి జారుకుంటూ.

ఆ మర్నాడు ఉదయం ఎనిమిదిన్నరకు గోకులరావు బయటకు వెళ్ళబోతున్నప్పుడు ఒకతను లోపలకు వచ్చి –

"నా పేరు కోదండపాణి. మిమ్మల్ని కల వాలని వచ్చాను" అన్నాడు కరచాలనం కోసం చేతిని ముందుకు చాపి.

అతన్ని కూర్చోమని "చెప్పండి" అన్నా డతను.

"మీ గురించి రాత్రే తెలిసింది ఓ ఫ్రెండు ద్వారా. మిమ్మల్ని కలుసుకున్నందుకు సంతో షంగా వుంది. నేను మీ అభిమానిని. మీ కథ కనపడితే చదవకుండా వుండలేను."

"థాంక్స్" అన్నాడు గోకులరావు.

"అంతేకాదు. నేను కూడా ఈ మధ్యనే కథలు రాయటం మొదలుపెట్టాను. నాలుగైదు కథలు రాసి పత్రికలకు పంపాను. కానీ నన్ను వదిలి వుండలేనట్టు తిరిగొచ్చాయి."

గోకులరావు "కొత్తల్లో ఇది మామూలే" అన్నాడు.

"అవును. నేనూ అదే అనుకున్నాను. ఇప్పుడు మీరు ఈ వూళ్ళోనే వున్నారు కాబట్టి ఇక నాకు ఆ భయం లేదు. నేను రాసిన కథలను మీకు ఇస్తాను. చదివి వాటిల్లో లోపా లను చెప్పండి. వాటిని సరిదిద్దుకుని మంచి కథలు రాస్తాను" అన్నాడు కోదండపాణి.

"అలాగే చెయ్యండి. ఇంతకీ మీరేం చేస్తున్నారు?"

"ఈ వూళ్ళోనే ఓ ప్రయివేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాను. డిగ్రీ చదివాను. ఇంకా పెళ్ళి కాలేదు."

"మీరు రాసిన కథల్ని తీసుకువచ్చారా?" అని అడిగాడు. అతని చేతిలో వున్న చిన్న బ్యాగ్‌ను చూస్తూ..

"లేదు. మీరు సరేనంటే రేపు ఉదయం తీసుకు వస్తాను. ఇప్పుడు ఆఫీసుకు వెళుతూ వచ్చాను."

"అయితే రేపు ఇదే టైముకు తీసుకు రండి"

"థాంక్ యూ వస్తాను" అని కోదండపాణి వెనక్కు తిరిగి ఆగి మళ్ళీ ఇలా అన్నాడు.

"చిన్న విన్నపం. నన్ను నువ్వు అనండి. మీరు అనటం బాగోలేదు. పేరు పెట్టి పిలిస్తే సంతోషిస్తాను"

సరేనన్నాడు గోకులరావు.

కథలు రాసే ఇంట్రస్టు వున్న ఇద్దరు మనుషులు తనని కలవటం అతనికి సంతోషాన్నీ ఓ విధమైన తృప్తినీ కలిగించింది.

ఆ సాయంత్రం అతను ఆఫీసు నుంచి వచ్చిన పది నిముషాలకు కస్తూరి అతని గదిలోకి వచ్చింది.

కథ కాయితాలను తిరిగి ఇస్తూ "కస్తూరీ

నువ్వనుకున్నట్టుగా నువ్వు రాసిన కథను చదివి నవ్వలేదు. ఎందుకంటే నవ్వేట్టుగా నువ్వు రాయలేదు" అన్నాడు గోకులరావు.

"అంటే?"

"కథను బాగా రాశావు. కొత్త రచయిత్రి రాసిన కథలా లేదు. కథనం బాగుంది. కానీ తీసుకున్న ఇతివృత్తం బాగాలేదు. మరో ఇతి వృత్తం తీసుకుంటే మంచి కథను రాయగలవు. త్వరలోనే నీ కథ ఓ మంచి పత్రికలో అచ్చు వుతుంది."

"నిజంగానా!" అన్నది కస్తూరి సంతో షంగా–

"అవును" అంటూ కస్తూరి కథ రాయ టంలో వున్న చిన్నచిన్న లోపాల గురించి చెప్పాడతను.

అతనికి థాంక్స్ చెప్పింది. త్వరలోనే ఇంకో కథ రాసి తీసుకు వస్తానని చెప్పి వెళ్ళింది కస్తూరి.

తర్వాత చెప్పినట్టుగానే ఆ మర్నాడు ఉదయం కోదండపాణి తను రాసిన కథలను తెచ్చి గోకులరావుకు ఇచ్చాడు. ఆ రాత్రికి వాటిని చదువుతానన్నాడతను.

ఇద్దరూ గదిలో నుంచి బయటకు వచ్చారు.

"ఇంతకీ నువ్వు కథలు రాయాలని ఎం దుకు అనుకుంటున్నావో తెలుసుకోవచ్చునా?" అని అడిగాడు గోకులరావు కోదండపాణిని.

అందుకు అతను నవ్వి "ఇందుకు నాకు ప్రత్యేకించిన ధ్యేయం అంటే ఏమీ లేదు. మొదటినుంచీ నేనో రచయితను కావాలనే అభిలాష వుంది. అలా అయితే నా మనసులో వున్న భావాలను పాఠకులతో కలిసి పంచు కోవచ్చు, అంతే" అన్నాడు.


తర్వాత ఇద్దరూ విడిపోయారు.

ఆ రాత్రి గోకులరావు తీరిగ్గా కోదండపాణి రాసిన కథలను చదివాడు. కథల్లో ఇతి వృత్తాలన్నీ పాతవే. అతను కొత్తగా చెప్పిం దంటూ ఏమీ లేదు. కానీ రాసిన విధానం బాగానే వుంది. సరైన ఇతివృత్తం తీసుకుంటే అతని కథ ఏ పత్రికలో అయినా అచ్చువటం అంత కష్టం కాదు.

తనని కలిసిన కోదండపాణికి ఈ మాటనే చెప్పాడు గోకులరావు. దానితోపాటు కథలు ఇంకొంచెం మెరుగ్గా వుండటానికి అవసరమైన మెలుకువలను కూడా చెప్పాడు. త్వరలోనే ఓ మంచి కథ రాసి తీసుకు వస్తానని వెళ్ళి పోయాడు కోదండపాణి అతనికి కృతజ్ఞతలు చెప్పి.

మూడు రోజుల తర్వాత చెప్పినట్టుగానే ఓ కథను రాసి తీసుకు వచ్చాడు కోదండపాణి. అప్పటికప్పుడే ఆ కథను చదివాడు గోకుల రావు. కథ నిజంగానే బాగుంది. ప్రేమికుల మధ్య సహజంగా ఏర్పడే సున్నితమైన సమస్య గురించి రాశాడతను. ఆ కథలో చిన్నచిన్న మార్పులు చేసి ఇచ్చాడు గోకులరావు. ఆ కథను ఏ పత్రికకు పంపించాలో కూడా చెప్పాడు.

అదే రోజు సాయంత్రం కస్తూరి తను రాసిన కథను తీసుకుని వచ్చింది గోకులరావు గదికి. ఆ కథను చదివి ఆశ్చర్యపోయాడతను.



## తగునా...మగువా...!

**త**నకు రావాల్సిన కొద్ది డబ్బు పూర్తిగా ఇవ్వకపోవడంతో ఓ చిత్రానికి డబ్బింగ్ చెప్ప నంటూ గోవాకెళ్ళిపోయిందట మనీషా కొయిరాలా! షూటింగ్‌పార్ట్ అంతా పూర్తి చేసుకుని డబ్బింగ్ చెప్పాల్సిన దశలో మనీషా మెలిక పెట్టింది. ఆమెకివ్వాల్సిన డబ్బులో ఇప్పటికే 46 లక్షలిచ్చేశాడట ఆ నిర్మాత. ఇంకా నాలుగు లక్షలు ఇవ్వాల్సి ఉండటంతో, అది కూడా ఇస్తే కానీ డబ్బింగ్ చెప్పనంటూ ప్రియుడితో కలిసి గోవాకి తుర్రుమందట. పాపం ఆ నిర్మాత లబోదిబోమంటూ నెత్తీనోరు బాదుకుంటున్నాడు.

చాలా బాగా రాసింది. ఆ అమ్మాయి కూడా ప్రేమికుల సమస్య గురించే రాసింది. దాన్నికూడా సరిదిద్ది ఏ పత్రికకు పంపించాలో చెప్పాడతను.

అదే రోజు రాత్రి గోకులరావు కూడా ఓ కథ రాశాడు. దాన్ని మర్నాడు 'మందారం' మాసపత్రికకు పంపించాడు. వాళ్ళిద్దరూ రాసిన కథలను కూడా ఆ పత్రిక్కే పంపించమని చెప్పాడతను.

సరిగ్గా రెండు నెలలకు 'మందారం' పత్రిక ఆ ముగ్గురి కథలనూ ఒకే సంచికలో ప్రచురించింది. ఆ కథల్లో వున్న సామీప్యం గురించి సంపాదకుడు తన సంపాదకీయంలో ప్రత్యేకంగా రాశాడు.

గోకులరావు ఆ మూడు కథలనీ చూసి నవ్వుకున్నాడు.

ముందుగా కస్తూరి రాసిన కథను చదివాడు. అందులో ఇతివృత్తం ఇది :

అబ్బాయి, అమ్మాయి ప్రేమించుకుంటారు. ఒక రోజు తన గదికి వచ్చిన అమ్మాయిని తన కోరిక తీర్చమని బలవంతపెడతాడు అబ్బాయి. ఆ అమ్మాయి అందుకు ఒప్పుకోదు. అంతే కాదు. అతను నిజంగా తనని ప్రేమించలేదనీ, కేవలం తన కోరిక తీర్చుకోటానికే అలా నటిస్తున్నాడనీ అనుకుని అతన్ని ద్వేషిస్తుంది. ఇద్దరూ విడిపోతారు.

తర్వాత కోదండపాణి రాసిన కథను చదివాడు.

అదీ ఇలాంటి కథే. ఇద్దరు ప్రేమికులు పెళ్ళిచేసుకోవాలని అనుకుంటారు. ఒకరోజు ప్రేమికుడు తన ప్రేయసి ఇంటికి వెళతాడు. ఆ టైములో ఇంట్లో ఎవ్వరూ వుండరు. ఒంటరిగా వుండటం చూసి తన కోరిక తీర్చమని

## మెదడుకు మేత -50

**మీ** జి.కె. పవర్ ఎంత ఉందో పరీక్షించి చూసుకోండి. ఈ క్రింద ఇచ్చిన ఐదు ప్రశ్నలకు సమాధానాలు క్రింది కూపన్‌లో వ్రాసి *'మెదడుకు మేత', ఎడిటర్, ప్రియదత్త, ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్, 103/1, లజ్ చర్చిరోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004* చిరునామాకు ఈ పత్రిక విడుదలైన 10 రోజుల్లోగా అందేలా పంపండి.

మా వద్ద గల కీ సొల్యూషన్స్‌తో సరిపడే ఆల్ కరెక్ట్‌గా రాసిన ఐదుగురు విజేతలకు ఒక్కొక్కరికి మూడు నెలల పాటు ప్రియదత్త వారపత్రికను పోస్టు ద్వారా ఉచితంగా పంపిస్తాము. విజేతలు ఐదుగురికన్నా ఎక్కువ మంది ఉంటే, లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుంది.

మీ సమాధానాలు క్రింద ఇచ్చిన కూపన్‌లో మాత్రమే పూర్తి చేసి, మీ చిరునామా వివరాలు నింపి, కవరులో పెట్టి మాకు పంపించాలి.

**1. ఇండియా, చైనా దేశాల మధ్య గల సరిహద్దు రేఖను ఏమంటారు?**

**2. 1761లో మొగలాయీ చక్రవర్తి నుండి 'నవాబ్' బిరుదు నందుకున్న ఫ్రెంచ్ జనరల్ ఎవరు?**

**3. 1803లో అమెరికాకు, ఫ్రాన్స్ విక్రయించిన దక్షిణ రాష్ట్రం ఏది?**

**4. వల్లాస్ కరుథర్స్ కనిపెట్టిన మానవ నిర్మిత దారం ఏది?**

**5. భారతదేశపు మొట్టమొదటి అటామిక్ రియాక్టర్ పేరేమిటి? ఇది 1956లో చిక్కుల్లో పడింది.**

*29-12-04 సంచిక మెదడుకు మేత-46 సమాధానాలు 1. సౌమి 2. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 3. సంపూరన్ సింగ్ (గుల్జార్) 4. కహవే 5. సూయజ్ కెనాల్.*

**ఆల్ కరెక్టుగా రాసినవారు టి. విమల, ఒంగోలు.** వీరికి ప్రియదత్త 3 నెలల పాటు పంపబడును.

**- ఎడిటర్**

### మెదడుకు మేత - 50 కూపన్

**సమాధానాలు**

1. ..........................................................
2. ..........................................................
3. ..........................................................
4. ..........................................................
5. ..........................................................

పేరు : ..........................................................

చిరునామా : ..........................................................

..........................................................

.................................... పిన్‌కోడ్ : ....................

అడుగుతాడు. ఆమె ఒప్పుకోదు. అప్పుడు ప్రేమికుడికి కోపం వస్తుంది. తన మీద ఆమెకు నమ్మకం లేదనీ అందుకే తన కోర్కెను తీర్చ లేదని ఆమెని తిట్టి, తనని నమ్మని మనిషిని తను పెళ్ళిచేసుకోనని చెప్పి వెళ్ళిపోతాడతను.

చివరగా తను రాసిన కథను చదివాడు గోకులరావు.

వాళ్ళిద్దరూ రాసిన కథల్లో ప్రేమికులకు ఎదురైన అనుభవాల గురించే అతనూ రాశాడు. కానీ ఇతని కథలో ప్రేమికులు జరిగినవాటి గురించి మళ్ళీ ఆలోచిస్తారు. వాళ్ళు తమ తొందరపాటు తనం గురించీ, తమ పొరపాట్ల గురించీ తెలుసుకుంటారు. తిరిగి కలుసుకుంటారు. పెళ్ళిచేసుకుని ఒకటవుతారు.

తన కథలో అతను ప్రేమికులకు ఇలాంటి సంఘటనలు సహజంగా ఎదురవుతూ వుంటాయనీ, వీటివల్ల అపోహలూ, అపార్థాలూ ప్రేమికుల మధ్య చోటు చేసుకుంటాయనీ అంతేగానీ నిజానికి ప్రేమికుల్లో వుండే నిజాయితీ ఎక్కడికీ పోదనీ రాశాడు. అంతేకాదు, ఇలాంటి అపోహలను పక్కకు నెట్టి ఒకటి కావాలనీ కూడా రాశాడు.

కస్తూరి-కోదండపాణి ఎవరికివారే గోకుల రావును కలుసుకుని తమ కథలు అచ్చవటానికి కారణమైన అతనికి కృతజ్ఞతలు తెలియ జేసుకున్నారు.

అదే రోజు 'మందారం' పత్రికలో కస్తూరి కథను చదివిన ఇంటామె అతనితో ఇలా అన్నది.

"కస్తూరిని పెళ్ళి చేసుకుంటే ఇద్దరూ బాగా రాణిస్తారు కదా!"

అతను నవ్వి వూరుకున్నాడు.

తర్వాత ఓ వారం రోజులకు కస్తూరి, కోదండపాణి ఇద్దరూ కలిసి గోకులరావు దగ్గరకు వచ్చారు. వాళ్ళ చేతుల్లో పెళ్ళి శుభ లేఖలు వున్నాయి.

ముందుగా కస్తూరి ఓ శుభలేఖను అతనికి ఇస్తూ "నా పెళ్ళికి... మీరు తప్పకుండా రావాలి" అన్నది.

వెంటనే కోదండపాణి కూడా ఓ వెడ్డింగ్ కార్డును గోకులరావుకిచ్చి "నా పెళ్ళికి కూడా .. మీరు తప్పకుండా రావాలి" అన్నాడు.

ఆ రెండు శుభలేఖలను తెరిచి చూసి నవ్వాడు గోకులరావు.

"క్షమించండి. మేం రాసిన కథలు మావేననీ, ఆ ప్రేమికులం మేమేననీ మీ దగ్గర దాచి వుంచాం. కానీ మీరు రాసిన కథ చదివాక ఈ విషయాన్ని మీరు తెలుసుకున్నారని అర్థమయ్యింది. నిజానికి మీ కథ చదివిన తర్వాతనే మా మధ్య వున్న అపోహలు, అపార్థాలు తొలగిపోయి ఇద్దరం ఒకటవుతున్నాం. మీ మేలు ఈ జన్మలో మరచిపోలేము. అంతేకాదు, మీ కథ చదివిన తర్వాతనే సమాజం పట్ల రచయితకు వున్న బాధ్యత ఏమిటో కూడా అర్థమయ్యింది. థాంక్స్ ఎ లాట్" అన్నది కస్తూరి కృతజ్ఞతగా.

"అవును. మీకెలా కృతజ్ఞతలు తెలియ జేసుకోవాలో తెలీటం లేదు. ఇంతకీ మీ గురుదక్షిణ ఏమిటో చెబితే" అన్నాడు కోదండ పాణి.

"మీ పెళ్ళి" అన్నాడు గోకులరావు నిండుగా నవ్వి. ❋